సోలార్ ప్యానెల్స్‌కు చెల్లు!

- జపాన్‌లో 'పెరోవ్‌స్కైట్' ప్యానల్స్ అందుబాటులోకి..
- ఏకబిగిన 30 ఏండ్లపాటు లైటింగ్.. ధర కూడా తక్కువ

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, ఆగస్టు 15 (నమస్తే తెలంగాణ): పర్యావరణానికి హాని చేయకుండా కరెంటును ఉత్పత్తి చేసేవిగా పేరొందిన సోలార్ ప్యానెల్స్ భవిష్యత్తులో ఇకపై కనిపించకపోవచ్చు. జపాన్‌లో ఇప్పటికే వీటి వాడకాన్ని తగ్గించేశారు. సంప్రదాయ సోలార్ ప్యానెల్స్ స్థానంలో పెరోవ్‌స్కైట్ అనే కొత్త ప్యానెల్స్‌ను తీసుకొచ్చారు. తక్కువ ధరలో ఎక్కువ కరెంటు ఉత్పాదకతే లక్ష్యంగా వీటిని తీసుకొచ్చినట్టు పరిశోధకులు చెప్తున్నారు.

ఏమిటీ 'పెరోవ్‌స్కైట్ ప్యానెల్స్'?

సోలార్ ప్యానెల్స్ సాధారణంగా సిలికాన్ మెటీరియల్‌తో తయారు చేస్తారు. అయితే పెరోవ్‌స్కైట్ ప్యానెల్స్‌ను కాల్షియమ్ టైటానేట్ అనే మెటీరియల్‌తో తయారు చేస్తారు. ఇదీ సెమీకండక్టర్. వెలుతురిని గ్రహించి దాని తీవ్రతను రెట్టింపు చేయడమే కాదు ప్రత్యేక కెపాసిటర్లలో ఎక్కువకాలం స్టోర్ చేసుకొనే సదుపాయమూ దీంట్లో ఉన్నది. 30 ఏండ్లపాటు ఏకబిగిన కరెంటును ఉత్పత్తి చేసే ఈ పెరోవ్‌స్కైట్ ప్యానెల్స్ ధర.. సంప్రదాయ సోలార్ ప్యానెల్స్ కంటే ఎంతో తక్కువ.

'సోలార్ ప్యానెల్స్' కంటే ఎలా మెరుగు??

రెండు గదుల ఇంట్లో ఉండే ఫ్రిజ్, వాషింగ్ మెషీన్, నాలుగు ఫ్యాన్లు, ఐదు బల్బులకు విద్యుత్తును సరఫరా చేయాలంటే 2కిలోవాట్ సోలార్ ప్యానెల్ అవసరం. ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీని కలుపుకొన్నప్పటికీ దీని కొనుగోలుకు రూ. 60 వేలు ఖర్చు చేయాలి. సూర్యకాంతి ఉన్నప్పుడే ఇవి పని చేస్తాయి. స్టోరేజీ ప్రాబ్లమ్స్ ఉన్నాయి. వీటిని అమర్చడానికి ప్రత్యేకంగా ఇంటి పైకప్పు అవసరం. రాళ్లవాన, పిడుగులు పడినప్పుడు నాశనమయ్యే ప్రమాదం ఉన్నది. అయితే, పెరోవ్‌స్కైట్ ప్యానెల్స్‌లో ఈ సమస్యలు లేవు. వీటి ధర చాలా తక్కువ. ఎనర్జీ స్టోరేజీ ప్రాబ్లమ్స్ లేవు. ఇంటి పైకప్పు మీదనే అమర్చాల్సిన అవసరం లేదు. వెలుతురు పడే ఎక్కడైనా బిగించవచ్చు. కాల్షియమ్ టైటానేట్‌తో తయారైన ప్రత్యేక ఫిల్మ్ ఎంతో ధృడమైనది. రాళ్ల వానవంటివి ఈ ప్యానెల్స్‌ను నాశనం చేయలేవని పరిశోధకుల అభిప్రాయం. రష్యాలోని కొన్ని నగరాల్లోనూ ఈ తరహా ప్యానెల్స్ వినియోగం పెరిగినట్టు నిపుణులు చెప్తున్నారు.



అట్టారి సరిహద్దువద్ద రైతుల ట్రాక్టర్ ర్యాలీ

అన్నదాతల ట్రాక్టర్ మార్చ్

పంజాబ్, హర్యానాలో కదం తొక్కిన రైతులు

అమృత్‌సర్, హోషియాపూర్, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లోని చాలా ప్రాంతాల్లో రైతులు ట్రాక్టర్ మార్చ్ నిర్వహించారు. పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడంతోపాటు తమ డిమాండ్లను పరిష్కరించాలని వారు కేంద్రాన్ని కోరారు. సంయుక్త కిసాన్ మోర్చా(రాజకీయేతర), కిసాన్ మజ్దూర్ మోర్చా తదితర రైతు సంఘాలు ఈ మార్చ్‌ను నిర్వహించాయి. అమృత్‌సర్‌లో జాతీయ జెండాలను అలంకరించిన 600 ట్రాక్టర్లతో రైతులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. రైతు నాయకుడు సర్వణ్ సింగ్ పంధేర్ నేతృత్వంలో 30 కిలోమీటర్ల మేర ఈ ర్యాలీ సాగింది. తమ డిమాండ్లు నెరవేరే వరకు శంభు, ఖన్నూరి వద్ద తమ నిరసనలను కొనసాగిస్తామని రైతులు స్పష్టం చేశారు. ఢిల్లీ చలో మార్చ్ జరిగి 200 రోజులు పూర్తయ్యే సందర్భంగా ఈ నెల 31న శంభు, ఖన్నూరి సరిహద్దుల్లో మహా పంచాయత్‌లు నిర్వహిస్తామని తెలిపారు.

నేడే ఎస్ఎస్ఎల్వీ డీ3 ప్రయోగం

శ్రీహరికోట, ఆగస్టు 15: చిన్న చిన్న శాటిలైట్లను అభివృద్ధి చేయటం, అందుకు అనుకూలమైన పేలోడ్ పరికరాలను రూపొందించే లక్ష్యంలో భాగంగా ఇస్రో చేపట్టిన 'ఎస్ఎస్ఎల్వీ–డీ3' మిషన్ రాకెట్ ప్రయోగానికి సర్వం సిద్ధమైంది. శుక్రవారం శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి ఉదయం 9.19 గంటలకు ప్రయోగిస్తున్న రాకెట్ కౌంట్‌డౌన్ మొదలైంది. 'ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్' ఈవోఎస్–08ను తక్కువ ఎత్తులోని భూ కక్ష్యలోకి ప్రవేశపెట్టడం ఈ మిషన్ లక్ష్యం. దాదాపు 6 నెలల తర్వాత ఇస్రో చేపడుతున్న రాకెట్ ప్రయోగమిది. కేవలం రెండు రోజుల ప్రణాళికతో చిన్న చిన్న శాటిలైట్స్‌ను తక్కువ ఖర్చుతో భూ కక్ష్యలోకి చేర్చేందుకు ఎస్ఎస్ఎల్వీ–డీ3 రాకెట్‌తో సాధ్యమవుతుందని ఇస్రో మాజీ సైంటిస్టు ఒకరు చెప్పారు.

12 రోజులు డిజిటల్ అరెస్ట్

ఐఐటీ ప్రొఫెసర్‌కు 12 లక్షలు టోకరా

జైపూర్: మనీ లాండరింగ్ కేసు పేరుతో ఐఐటీ జోధ్‌పూర్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌ను(35) మోసగించిన సైబర్ నేరగాళ్లు ఆమెను 12 రోజుల పాటు డిజిటల్ అరెస్ట్ చేసి సుమారు రూ.12 లక్షలను దోచుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. బాధితురాలి పేరుతో ముంబైకు డ్రగ్స్‌తో కూడిన పార్సిల్ వచ్చిందని.. అందులో చాలా పాస్‌పోర్ట్‌లు, క్రెడిట్ కార్డులు ఉన్నాయని బెదిరించిన నేరగాళ్లు ఆమెను తమ పర్యవేక్షణలో ఉండాలని.. లేదంటే అరెస్ట్ చేయక తప్పదని బెదిరించి ఈ మోసానికి పాల్పడ్డారు. బాధితురాలికి ఈ నెల 1న వేర్వేరు ఫోన్ నెంబర్ల నుంచి ఈ బెదిరింపు కాల్స్ వచ్చాయి. దీంతో భయపడిన బాధితురాలు వారు చెప్పినట్టు చేస్తూ వచ్చారు. నేరగాళ్లు ఆమె ఫోన్‌లో కెమెరాను ఆన్‌లో ఉంచి ఆమెను నిరంతరం పర్యవేక్షించారు. ఫోన్ స్క్రీన్ షేర్ చేయించుకొని ఆమె ఫోన్‌ను నియంత్రణలోకి తీసుకొన్నారు. స్కైప్ యాప్ ద్వారా ఆమె ల్యాప్‌ట్యాప్‌నూ నియంత్రించారు. దీంతో ఆమె ఎవరినీ సంప్రదించలేకపోయారు. పది రోజుల తర్వాత ఆమె బ్యాంక్ ఖాతా వివరాలు తీసుకొన్న నేరగాళ్లు మంగళవారం సుమారు రూ.12 లక్షలను చెక్ ద్వారా ఆర్టీజీఎస్ విధానంలో బదిలీ చేయించుకున్నారు. ఆ తర్వాత బాధితురాలి ఫోన్, ల్యాప్‌ట్యాప్‌పై తమ యాక్సెస్ తొలిగించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది.

వారానికో రోజు ఆఫీసుకొస్తే..

ఇలాగే వెనుకబడతాం

ఏఐ రేసుపై గూగుల్ ఇకనైనా దృష్టిసారించాలి: మాజీ సీఈవో ఎరిక్

న్యూఢిల్లీ, ఆగస్టు 15: అంతర్జాతీయ ఐటీ దిగ్గజం గూగుల్‌లో 'వర్క్ ఫ్రం హోం' విధానాన్ని కొనసాగించడంపై ఆ సంస్థ మాజీ సీఈవో ఎరిక్ స్మిత్ విమర్శలు గుప్పించారు. ఓపెన్ ఏఐ లాంటి స్టార్టప్‌లతో పోలిస్తే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రేసులో గూగుల్ చాలా వెనుకబడిపోయిందని, 'వర్క్ ఫ్రం హోం' విధానం, ఉద్యోగులు వారానికి ఒక రోజు మాత్రమే ఆఫీసుకు రావడమే ఇందుకు ముఖ్య కారణమని పేర్కొన్నారు. ఇటీవల స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీలో జరిగిన ఓ చర్చా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగ జీవితాన్ని సమతూకంగా ఉంచాలని గూగుల్ నిర్ణయించిందని, ఉద్యోగులు గెలవడం కంటే త్వరగా ఇంటికి వెళ్లడం, ఇంటి నుంచి పనిచేయడం చాలా ముఖ్యమైపోయిందని అన్నారు. ఈ మార్పు గూగుల్‌కు ప్రతికూలంగా మారిందని, మిగతా టెక్ కంపెనీల్లో ఉద్యోగులు గంటల తరబడి గొడ్డుచాకిరీ చేస్తూ కొత్త ఆవిష్కరణలతో గూగుల్‌కు పోటీ ఇస్తున్నారని చెప్పుకొచ్చారు. ఏఐ రేసులో వెనుకబడటంపై గూగుల్ ఇప్పటికైనా దృష్టి సారించాల్సిన అవసరమున్నదని స్పష్టం చేశారు.

సామాజిక మాధ్యమాలపై దావా

ప్రజలను వ్యసనపరులుగా మారుస్తున్నాయని ఆరోపణ

టొరంటో: ప్రస్తుతం సమాజంలో చాలా మంది సామాజిక మాధ్యమాలకు బానిసలుగా మారిపోతున్నారు.కెనడాలోని మాంట్రియల్‌కు చెందిన ఒక యువకుడు వీటిపై చర్య కోరుతూ న్యాయస్థానంలో దావా వేశాడు. టిక్ టాక్, యూట్యూబ్, రెడ్డిట్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌లపై తీవ్ర ఆరోపణలు చేశాడు. వ్యసనపరులుగా మార్చడమే కాక, వాటి కారణంగా పౌరుల మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతున్నదని ఆరోపించాడు. 2015 నుంచి తాను సామాజిక మాధ్యమాలను వినియోగిస్తున్నానని, వీటి వల్ల ఉత్పాదకత, శరీరంలో పలు సమస్యలు ఏర్పడ్డాయని ఆరోపించాడు.

3 లక్షలమంది డాటా గల్లంతు

గూగుల్ క్రోమ్, మైక్రోసాఫ్ట్ యూజర్లకు హ్యాకర్ల దెబ్బ

న్యూఢిల్లీ: ప్రముఖ సెర్చ్ ఇంజిన్ గూగుల్ క్రోమ్, మైక్రోసాఫ్ట్ ఎడ్జ్ యూజర్లను హ్యాకర్లు టార్గెట్ చేసుకున్నారని, ఫేక్ బ్రౌజర్ ఎక్స్‌టెన్షన్లతో యూజర్ల కంప్యూటర్లలో మాల్‌వేర్‌ను ప్రవేశపెడుతున్నారని పరిశోధకులు తాజాగా హెచ్చరించారు. ప్రమాదకర ఎక్స్‌టెన్షన్లను డౌన్‌లోడ్ చేసుకోవటం ద్వారా దాదాపు 3లక్షలకు పైగా గూగుల్ క్రోమ్, మైక్రోసాఫ్ట్ యూజర్ల కంప్యూటర్లు ప్రభావితమయ్యాయని సైబర్ సెక్యూరిటీ కంపెనీ 'రీజన్‌ల్యాబ్స్' తాజా నివేదిక పేర్కొన్నది. దీంతో యూజర్ల వ్యక్తిగత డాటా, ఆర్థిక సమాచారం, పాస్‌వర్డ్‌లు హ్యాకర్ల చేతికి చిక్కాయని నివేదిక తెలిపింది. ప్రమాదకర ఎక్స్‌టెన్షన్లతో హ్యాకర్లు మరిన్ని దాడులు జరపవచ్చునని హెచ్చరించింది.

సింగరేణిలో ఉత్పత్తి లక్ష్యాలను పెంచాలి

- భారీ యంత్రాలను 18 గంటలు వినియోగించుకోవాలి
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సింగరేణి సీఎండీ బలరాం

గౌరవ వందనం స్వీకరిస్తున్న సీఎండీ, సీఎండీని తోడ్కొని వస్తున్న బ్యాండ్ పార్టీ విద్యార్థులు

కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు 15 : సింగరేణి సంస్థలో రానున్న రోజుల్లో ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి నెలనెలా ఉత్పత్తి లక్ష్యాలను సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఇందుకోసం భారీ యంత్రాలను 18 గంటలపాటు వినియోగించాలని సింగరేణి సీఎండీ ఎన్.బలరాం అన్నారు. కొత్తగూడెంలోని ప్రకాశ్ స్టేడియంలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం అట్టహాసంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఎండీ బలరాం జాతీయ జెండాను ఎగురవేశారు. ఎస్అండ్‌పీసీ, కలర్ పార్టీ సిబ్బంది, విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో అమరుల పోరాటాలు, త్యాగాల ఫలితంగా ఏర్పడిన స్వాతంత్ర్యంతో మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని, ఈరోజున వారికి ఘనంగా నివాళులర్పిద్దామన్నారు. గత ఏడాది నిర్దేశించిన లక్ష్యాల మేరకు కోలిండియా 997 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసిందని, సింగరేణి సంస్థ 70 మిలియన్ టన్నుల ఉత్పత్తిని సాధించిందన్నారు. ఈ ఏడాది 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించాలని లక్ష్యంగా పెట్టుకుందని, దీనిని సాధించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. భారీ వర్షాల వల్ల బొగ్గు ఉత్పత్తికి కొంత ఆటంకం కలిగినా ఇప్పటివరకు 94 శాతం మాత్రమే లక్ష్యాన్ని సాధించగలిగామన్నారు. ఓసీ గనుల్లో కోట్లాది రూపాయలతో భారీ యంత్రాలను కొనుగోలు చేసి ఉత్పత్తిలో వినియోగిస్తున్నామని, వీటిని నూరు శాతం వినియోగిస్తేనే సంస్థకు గిట్టుబాటు అవుతుందన్నారు. భారీ యంత్రాలను రోజుకు 24 గంటల్లో కేవలం 13 లేదా 14 గంటలు మాత్రమే వినియోగిస్తున్నామని, దీనివల్ల ఉత్పత్తి, ఉత్పాదకత తగ్గుతోందని, కనీసం 18 గంటలకు పెంచాలన్నారు. సంస్థలో పాత గనులు మూతపడుతుండగా.. కొత్త గనుల కోసం ముమ్మరంగా ప్రయత్నిస్తున్నామని, ఇల్లెందులోని రొంపేడు ఓసీ, కొత్తగూడెంలోని వీకే ఓసీ, బెల్లంపల్లిలోని గోలేటి ఓసీలను ఈ ఏడాది ప్రారంభించనున్నామన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సింగరేణిలోని 11 ఏరియాల నుంచి ఎంపిక చేసిన 12 మంది ఉత్తమ ఉద్యోగులను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. అనంతరం కొత్తగూడెంలోని వివిధ కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జీఎం పర్సనల్ వెల్ఫేర్ సామ్యూల్ సుధాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డైరెక్టర్(పా) ఎన్‌వీకే శ్రీనివాస్, డైరెక్టర్(పీపీ) జి.వెంకటేశ్వరరెడ్డి, డైరెక్టర్(ఈఅండ్ఎం) సత్యనారాయణరావు, గుర్తింపు సంఘం అధ్యక్షుడు సీతారామయ్య, ప్రాతినిధ్య సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ త్యాగరాజన్, సింగరేణి సీఎంవోఏఐ ప్రెసిడెంట్ లక్ష్మీపతి, గౌడ్, అన్ని ఏరియాల జీఎంలు, ఉత్తమ కార్మికులు పాల్గొన్నారు.



ఇన్ఫార్మర్ నెపంతో సహచరుడిని హతమార్చిన మావోయిస్టులు

- పోలీసు, ఇంటెలిజెన్స్‌కి సమాచారం అందిస్తున్నాడనే నెపంతో హత్య
- దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలి..
- దక్షిణ బస్తర్ డివిజన్ కమిటీ కార్యదర్శి గంగ పేరుతో లేఖ విడుదల

भारत की कम्युनिस्ट पार्टी (माओवादी)
दक्षिण बस्तर डिवीजनल कमेटी
प्रेस वक्तव्य
दिनांक : 14-8-2024

जनता एवं पीएलजीए का काउंटर इंटलिजेंसी आपरेशन में दुश्मन के भीतरघाती एवं कोवर्ट जाल को ध्वस्त करते हुए उनके एक बड़े हमलाओं को नाकाम कर दिया.
कोवर्ट (भीतरघाती) गद्दार कुरसम मनीष (राजू) को जनता ने मौत का सजा दिया.
कोवर्ट कुरसम मनीष का मौत का जिम्मेदार, केंद्र राज्य सरकार एवं छत्तीसगढ़ पुलिस स्पेशल इंटलिजेंसी अधिकारियों का ही है.

प्रिय जनता...!
शासन समाज इतिहास में एक वर्ग दूसरे वर्गों को शोषण व उत्पीड़न करने के लिए भीतरघाती व कोवर्ट द्वावेषों को एक हथियार के तरह उपयोग करते आ रही है. 1991 के बाद अमेरिकन साम्राज्यवाद नेतृत्व में भूमंडलीकरण, विश्वीकरण, निजिकरण के नाम से देश के रीढ़ की हड्डी को तोड़ते हुए उत्पीड़ित जनता को लूट शोषितने लिए इन तमाम एलपीजी विधियों को लागू गया. इन देश विरोधी, जनविरोधी नीतियों के खिलाफ संघर्ष की राह पर उतरे हुए जनता पर जनाक्रोशनो र एलआईसी पॉलसी (सी इंटेन्सीफैक्ट कानफ्लिकट) को लागू करते हुए जनता के ऊपर सरकार ने दुश्मन एवं निर्माण ताएं करते आ रही है. इन दुश्मन के एलआईसी पॉलसी के अंतर्गत भीतरघाती एवं कोवर्ट आपरेशन्स को अंजाम दे रही

देश के जनता का प्राकृतिक संसाधनों को साम्राज्यवाद दलाली पूंजीपतियों को सौंपने के लिए केंद्र, राज्य में सत्तारूढ़ फासीवादी हिन्दुत्व फासीवादी भा.ज.पा बीते 10 सालों से देश को हिन्दू राष्ट्र बनाने की एजेंडे को लेकर, जनता के ऊपर थ्व छेड़ते हुए रणनीतिक सुरजकुंड योजना को लाकर कगार के नाम पर देश के मूलवासियों को नरसंहार कर रही है.

మావోయిస్టు పార్టీ పేరుతో సోషల్ మీడియాలో విడుదలైన లేఖ

కొత్తగూడెం క్రైం, ఆగస్టు 15 : పోలీస్ ఇన్ఫార్మర్‌గా తమ సహచరుడే వ్యవహరిస్తున్నాడనే నెపంతో మావోయిస్టు పార్టీ నేతలే హత్య చేశారు. దీనిపై ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం దక్షిణ బస్తర్ డివిజన్ కమిటీ కార్యదర్శి గంగ పేరుతో సోషల్ మీడియాలో గురువారం విడుదలైన లేఖ కలకలం సృష్టిస్తోంది. మావోయిస్టు పార్టీ ఛత్తీస్‌గఢ్ దక్షిణ బస్తర్ డివిజన్ ఇన్‌చార్జిగా పని చేస్తున్న కుర్సం మనీష్ అలియాస్ రాజు కొంత కాలంగా పోలీస్ ఇన్ఫార్మర్‌గా వ్యవహరించడమే కాకుండా, పార్టీ కీలక సమాచారాన్ని తెలంగాణ, ఏపీ రాష్ట్రాల ఇంటెలిజెన్స్ అధికారులకు చేరవేస్తూ కోవర్టుగా వ్యవహరిస్తున్నాడనే నెపంతోనే మావోయిస్టు పార్టీ సభ్యులు ఈ నెల 13న ప్రజా కోర్టులో శిక్షించినట్లు పేర్కొన్నారు. మనీష్ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా పశ్చిమ బస్తర్ డివిజన్‌లోని సార్నార్ ప్రాంత వాసి. ఇతడు 2012లో పీఎస్‌జీఏలో చేరిన తర్వాత అతడి అర్హతలను చూసి పార్టీ ప్రెస్ విభాగంలో బాధ్యతలు అప్పగించింది. అతడి హయాంలో పార్టీ నియమ నిబంధనలు, విధి విధానాలను పాటించడంలో అవకతవకలకు పాల్పడ్డాడనే నెపంతో దక్షిణ బస్తర్‌లోని పామేడ్ ఏరియా మాస్ ఆర్గనైజేషన్ ఏసీఎంగా బాధ్యతలు అప్పగించినట్లు లేఖలో పేర్కొన్నారు. అనంతరం 2024 ఆగస్టు వరకు డివిజన్ ప్రెస్ ఇన్‌చార్జిగా వ్యవహరించాడు. మనీష్‌కి పార్టీ సిద్ధాంతాలు, ఆచరణ, రాజనీతి శిక్షణ ఇచ్చేందుకు పార్టీ ఎన్నో ప్రయత్నాలు చేసినా అతడిలో మార్పు రాకపోవడంతోపాటు శత్రువులకు కోవర్టుగా మారి వారి నెట్వర్క్‌లో పని చేస్తున్నట్లు ఆరోపణలు చేశారు. పార్టీ నేతల ప్రయాణ, ఏపీటీ వివరాలు, పీఎల్‌జీఏ మిలటరీ కార్యకలాపాలు, రహస్య పార్టీ విషయాలను వారికి చేరవేసేందుకు పోలీసులు, ఇంటెలిజెన్స్ అతడిని ఒక సాధనంగా వాడుకున్నాయని తెలిపారు. ఇందులో భాగంగానే మనీష్‌కి ప్రజా కోర్టులో శిక్ష విధించామని, దీనికి పూర్తి బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదేనని లేఖలో పేర్కొన్నారు.

మహనీయుల త్యాగాలతోనే స్వాతంత్ర్యం

భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్

ఐటీడీఏలో జెండా ఎగురవేసి వందనం చేస్తున్న పీవో రాహుల్

బూర్గంపహాడ్ (భద్రాచలం), ఆగస్టు 15 : దేశ స్వాతంత్ర్యం కోసం అలుపెరుగకుండా.. అహర్నిశలు కృషి చేసి అసువులు బాసిన జాతిపిత మహాత్మా గాంధీ, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ వంటి మహనీయుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించిందని, ఆ స్వేచ్ఛా ఫలాలను మనం అనుభవిస్తున్నామని భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. గురువారం 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను భద్రాచలం ఐటీడీఏ కార్యాలయ ఆవరణలో యూనిట్ అధికారుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించిన పీవో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. భారత సమాజం కోసం, స్వేచ్ఛ కోసం తిరుగుబాటు చేసిన త్యాగధనులు అల్లూరి సీతారామరాజు, కుమ్రంభీం వంటి వారు మనకు ఆదర్శప్రాయంగా ఉన్నారన్నారు. కాగా.. వేడుకల్లో భాగంగా వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఐటీడీఏ యూనిట్ అధికారులు, సిబ్బందికి పీవో ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో డేవిడ్‌రాజు, ట్రైబల్ వెల్ఫేర్ డీడీ మణెమ్మ, తానాజీ, దావూద్, ఎస్‌వో ఏడీ భాస్కర్, హెచ్ఎన్‌టీసీ ఉదయ్‌కుమార్, డీటీఆర్‌వోఎఫ్ఆర్ శ్రీనివాస్, ఏసీఎంవో రమణయ్య, ఏపీవో పవర్ మునీర్‌పాషా, ఏటీడీవో అశోక్, మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.